www.samasamajam.in



# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

శని వారం
21-1-2023

సంపుటి - 07, సంచిక-237
పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# రాను..రానంటూనే..!

## గాంధీభవన్ మెట్లెక్కిన కోమటిరెడ్డి

### రేవంత్‌తో చెవిలో గుసగుసలు, ఠాక్రేతో భేటీ



**హైదరాబాద్,జనవరి20(సమసమాజం):** కొంతకాలంగా గాంధీభవన్‌కు దూరంగా ఉంటున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎట్టకేలకు గాంధీభవన్ మెట్లెక్కారు. గాంధీభవన్‌కు రావడమే కాదు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ లో ఇమడలేక, వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల ఎజెండాతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మునుగోడు ఉప ఎన్నికతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చర్చకు నిలిచారు. మునుగోడు ఉప ఎన్నికలో వెంకట్‌రెడ్డి ప్రచారానికి దూరంగా ఉన్నారు. అదే సమయంలో రేవంత్‌రెడ్డిని టార్గెట్‌చేస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డితో పాటు రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా కాంగ్రెస్ సీనియర్ నేతలందరూ ఒక్కటై వేగంగా పావులు కదిపారు. నిన్నటి వరకూ రేవంత్ పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన వారు.. ఇప్పుడు బాహాటంగానే ఆరోపణలు గుప్పిస్తున్నారు. అసంతృప్తి కాస్తా.. అసమ్మతిగా మారింది. ముఖ్యంగా మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి తర్వాత రేవంత్‌పై విమర్శల దాడి పెరగ్గా.. టీపీసీసీ కమిటీల కూర్పు దానికి మరింత ఆజ్యం పోసింది. టీడీపీ నుంచి వలస వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారంటూ సీనియర్ నేతలందరూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే

3వ

# రైతు ఉద్యమాల వెనక కాంగ్రెస్, బిజెపి కుట్రలు

అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విమర్శలు



**జగిత్యాల/కామారెడ్డి,జనవరి20(సమసమాజం):** ప్రజలు, రైతుల ఆందోళనలకు ప్రభుత్వం దిగివచ్చింది. జగిత్యాల, కామారెడ్డిల మాస్టర్ ప్లాన్‌లను వెనక్కి తీసుకోవడంతో రైతులు ఆందోళనలను విరమించారు.గత కొన్ని నెలలుగా అట్టుడికిన ఈ రెండు జిల్లాల్లో మాస్టర్ ప్లాన్ బుట్టదాఖలు అయ్యింది. ఈ రెండు మున్సిపాలిటీల్లో యాధృచ్ఛికంగా శుక్రవారం భేటీ అయి తీర్మానాలను రద్దు చేశాయి.తీర్మానాలను ప్రభుత్వానికి పంపారు. ఇక వివరాల్లోకి వెలితే.. జగిత్యాలలో రైతుల ఆందోళనలతో దిగివచ్చిన ప్రభుత్వం ఇక్కడా మాస్టర్ ప్లాన్‌పై వెనక్కి తగ్గింది. మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయాలని జగిత్యాల మున్సిపాలిటీ తీర్మానం చేసింది. మున్సిపల్ ఛైర్మన్

3వ

# అగ్నిప్రమాద భవనం కూల్చివేతరకు రంగం సిద్దం

**అధికారుల నివేదిక రాగానే నేడే కూల్చివేతలు**

**తప్పిపోయిన ముగ్గురూ సజీవదహనం అయినట్లు గుర్తింపు**

**పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ అమేయకుమార్**



**హైదరాబాద్,జనవరి20(సమసమాజం):** సికింద్రాబాద్ నల్లగుట్ట బస్తీలోని డెక్కన్ స్టోర్ భవనం కూల్చివేతకు రంగం సిద్దం అయ్యింది. అధికారుల నివేదిక అందగానే శనివారమే కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంది. ఐదంతస్తుల భవనంలోని డెక్కన్ స్పోర్ట్స్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై జీహెచ్ఎంసీ అధికారులకు నివేదిక అందనుంది. శుక్రవారం ఉదయం బిల్డింగ్ స్టక్చర్ స్టెబిలిటీని వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ రమణరావు, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ పరిశీలించారు. గంటల తరబడి భవనం మంటల్లో చిక్కుకోవడంతో స్లాబులు పాడైనట్లు గుర్తించారు. కొన్ని

3వ

# తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్

**36,300 కోట్ల పెట్టుబడులు ● స్వాగతించిన మంత్రికెటీఆర్**

హైదరాబాద్,జనవరి20(సమసమాజం): ప్రముఖ ఇంటర్నేషనల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ రాష్ట్రంలో పెట్టుబడులు పెంచుతున్నట్లు ప్రకటించింది. 2030 నాటికి రూ. 36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏడబ్ల్యూఎస్ ఎంపవర్ ఇండియా ఈవెంట్‌లో అమెజాన్ ప్రకటించింది. ప్రకటనను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఏడబ్ల్యూఎస్ ప్రకటన సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణ పౌరులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇ-గవర్నెన్స్, హెల్త్‌కేర్, పురపాలక కార్యకలాపాలను మెరుగుపరిచేందుకు ఈ డేటా సెంటర్లను ఉపయోగిస్తామన్నారు. ఈ డేటా సెంటర్‌తో దేశంలోనే ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కేటీఆర్



3వ

# అక్రమ భవనాల కట్టడాలపై ఉన్నత స్థాయి కమిటీ

25న కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నం: తలసాని



**హైదరాబాద్,జనవరి20(సమసమాజం):** నగరంలో అక్రమ భవనాల కట్టడాల విషయంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈనెల 25న కమిటీ సమావేశం జరుగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని నల్లగుట్ట ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ విభాగాలన్నీ యుద్ధ ప్రాతిపదికన స్పందించాయని తెలిపారు. శుక్రవారం ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రమాదం జరిగిన భవనం లో కెమికల్స్

3వ



# పర్యావరణ హిత టూరిజం సర్కార్ లక్ష్యం

**ఎకో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి కృషి**

**అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో పలు ప్రాజెక్టులు**

**ప్రారంభించిన మంత్రులు ఇంద్రకరణ్, నిరంజన్ రెడ్డిలు**

3వ

# బస్వాపూర్ నిర్వాసితులను ఆదుకోవాలి

**లేకుంటే బాధితులతో ప్రగతి భవన్ ముట్టడి: బూర**



**భువనగిరి,జనవరి20(సమసమాజం):** బస్వాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల సీఎం కేసీఆర్ వైఖరిని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ తప్పుబట్టారు. భూదాతలు, ప్రగతి ప్రదాతలని గతంలో పొడగిన ముఖ్యమంత్రి ఇప్పుడు వారి పట్ల శాడిస్టులా వ్యవహరిస్తున్నాడని మండి పడ్డారు. నిర్వాసితులతో కలిసి ప్రగతి భవన్ ను ముట్టడించడం కాదు.. సమస్య తీరే వరకు అక్కడే ఉంటామని హెచ్చరించారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పుడే పరిహారం ఇచ్చుంటే రెండెకరాల

3వ

# మధ్యప్రదేశ్ మంత్రి వ్యాఖ్యల దుమారం



**బిజెపిలో చేరాలని వీడియో వైరల్**

**మండిపడుతున్నవ విపక్ష నేతలు**

**భోపాల్,జనవరి20(సమసమాజం):** మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి మహేంద్ర సింగ్ సిసోడియా చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. విపక్ష పార్టీలు ఆయనపై మండిపడుతున్నారు. రాష్ట్రంలో నాయకులంతా బీజేపీలో చేరాలని, లేదంటే బుల్డోజర్లను ఎదుర్కోవాల్సి వస్తుందంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇప్పుడిదే వివాదాస్పదంగా మారింది. ఆయన కామెంట్స్‌కు సంబంధించిన వీడియో

3వ



# ఎపికి కేటాయించిన 15మంది ఇక్కడే తిష్ట

**సోమేశ్ తరహాలోనే వారిని వెనక్కి పంపాల్సిందే**

**వీరిపై ప్రధాని మోడీకి, డివోపిటికి లేఖ రాశా: రఘునందన్ రావు**

**హైదరాబాద్,జనవరి20(సమసమాజం):** ఏపీకి కేటాయించిన 15 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఇక్కడే ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. వీరిపై ప్రధాని మోడీకి

3వ

# ఆగస్టాటికి 10 లక్షల మందికి ఉద్యోగాలు


**ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సంకల్పమన్న కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి20(సమసమాజం):** నఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15 లోపు 10 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో భాగంగా దేశ వ్యాప్తంగా 71 వేల మందికి ప్రధాని మోడీ నియామక పత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన వారు తమ అపాయింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉద్యోగాలు భర్తీ

3వ

# నెలాఖరులో బ్యాంకులకు ఐదురోజుల సెలవులు




**ముంబై,జనవరి20(ఆర్ఎన్ఎ):** నెలాఖరులో ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. బ్యాంక్ యూనియన్ల సమ్మె, వరుస సెలవుల కారణంగా బ్యాంకింగ్ సేవలు స్తంభించనున్నాయి. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా బ్యాంకులకు సెలవు. 28న నాల్గో శనివారం, 29న ఆదివారం కావడంతో బ్యాంకులు పనిచేయవు. ఇక వారంలో ఐదు రోజుల పని, పెన్షన్ అప్డేషన్, నేషనల్ పెన్షన్ స్కీం రద్దు, జీతాల పెంపు, ఖాళీల భర్తీ డిమాండ్లతో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ నెల 30,31 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. బంద్ తో కలిపి రోజుల పాటు 12 పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు మూతపడనున్నాయి. కేవలం 27వ తేదీన మాత్రమే బ్యాంకులు పని చేస్తాయి. హెచ్, డీఎఫ్, సీ, యాక్సిస్, ఎస్ బ్యాంక్ తదితర ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు మాత్రం 26, 28, 29 తేదీల్లో తెరుచుకోవు.

# సంపాదకీయం

## ఎవరి రాజకీయం కోసం ఉత్తరాంధ్ర పలవరింత ?

మరో ఏడాదిలో అంటే వచ్చే ఏడాదే 2024లో ఎపి ఎన్నికలు జరుగబోతున్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఎపి ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది. ఇప్పటికే మరోమారు విజయంపై వైసిపి అధినేత, సిఎం జగన్ ధీమాగా ఉన్నారు. టిడిపి తమ దరిదాపుల్లో లేదన్న భరోసా కల్పిస్తున్నారు. టిడిపి కూడా ఇదే తరహా అంచనాలతో ఉంది. వైసిపికి రోజులు దగ్గర పడ్డాయని చెబుతోంది. ఈ క్రమంలో మరో ఏడాది ఎన్నికలకు వెళుతున్న క్రమంలో ఎపికి రాజధాని అన్నది లేకుండా పోయింది. మూడు రాజధానాల ఆటలో అసలు రాజధాని లేకుండా పోయింది. విశాఖను రాజధాని చేస్తామని, ఇదిగో అదిగో విశ్వాఖ అంటూ ఊరిస్తున్నా విశాఖపట్టణం కూడా రాజధాని కావడం అంత సులువు కాదని తెలుస్తోంది. నిజానికి విశాఖను రాజధాని చేసి అభివృద్ధి చేసినవా బాగుండేది. ఇకపోతే విశాఖను రాజధాని చేయకుటే ఉత్తరాంధ్రను ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న డిమాండ్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు తెరపైకి తెచ్చారు. ఇదంతా కూడా మూడు రాజధాను ల డిమాండ్‌ను ముందుకు తీసుకుని వెళ్లడానికా లేక ..టిడిపిని టార్గెట్ చేయడానికా అన్నది తెలియదు. ఉత్తరాంధ్ర డిమాండ్‌పై ఇప్పుడు ధర్మాన ప్రసాదరావు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ఆయన రాజకీయ జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ధర్మాన ప్రసాద రావు ఇటీవల ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ జోరుగా వినిపిస్తున్నారు. ధర్మాన ప్రసాదరావు చేస్తున్న వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలకు సైతం దిమ్మతిరిగేలా చేస్తున్నాయి. చంద్రబాబు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పర్యటన తర్వాత ధర్మాన ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ను ఎత్తుకున్నారు. చంద్రబాబు సీఎం అయితే అమరావతినే రాజధానిగా కొనసాగిస్తారు. అదే జరిగితే.. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రాష్ట్రం కావాలంటు న్నారు. అయితే.. ఇప్పట్లో మూడు రాజధానులు ఏర్పాటు చేయటం సాధ్యం కాదు.. పైగా జగన్‌పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. ఆ నేపథ్యంలోనే మంత్రి ధర్మాన ప్రత్యేకవాదం ఎత్తుకున్నారనే చర్చ జరుగు తోంది. ధర్మాన మాత్రం ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేయడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం కాని పరిస్థితి. అంతేకాదు.. పార్టీ పెద్దల ఆదేశాల మేరకే ధర్మానప్రత్యేక వాదాన్ని ఎత్తుకున్నారనే వాదన కూడా వినిపి స్తోంది. ఏనాడూ ఉత్తరాంధ్ర జిల్లాల వెనుకబాటు నివారణకు చర్యలు చూపని ఆయన.. తాజాగా చేస్తున్న రాజకీయ వ్యాఖ్యల వెనుక ఏదో రహస్య ఎజెండా దాగి ఉందనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకటి, రెండు సార్లు కాదు. అనేక సార్లు... ఇదే ప్రకటన చేస్తూ వస్తున్నారు. వైసిపి అధిష్టానం నుండి దీనిపై ఎలాంటి స్పందన ఇప్పటివరకూ లేదు. అధిష్టానం సమ్మతితోనే ఈయన ఈ ప్రకటనలు చేస్తున్నారా? లేక వారే ఈయనతో చేయిస్తున్నారా? అలాంటిదే అయితే, రాష్ట్రంలో మరో వేర్పాటువాదాన్ని అధికార పార్టీయే ప్రోత్సహిస్తోందని భావించవలసి వస్తుంది. రాష్ట్ర రాజధాని విశాఖకు రాకపోతే, విశాఖ రాజధానిగా ప్రత్యేక రాష్ట్రం ఉత్తరాంధ్ర ప్రజలు ఏర్పాటు చేసుకుంటారని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎందుకు అన్నారో తెలి యాల్సి ఉంది. శ్రీకాకుళం చుట్టూ సముద్రం ఉంది. కానీ, ఇక్కడ ఫిషింగ్ హార్బరు కానీ.. జెట్టీ కానీ లేదు. ప్రాజెక్టులు పూర్తికాలేదు. గ్రామాల్లో తాగునీరు లేదు.మేమెలా ఉండాలని ఓ సందర్భంలో ధర్మాన ప్రశ్నించారు. అయితే, అవన్నీ ఎందుకు లేవో, దానికి ఎవరు కారకులో..ఎవరు సమాధానం చెప్పాలి. అధికారం లో ఉన్నది వారే కదా! అంటే వీరి ప్రభుత్వమే, అందులో మంత్రిగా ఉన్న ధర్మాననే సమాధానం చెప్పాలి. అందులోనూ ఈయన ఐదు సార్లు ఎమ్మెల్యే కావడమే కాక, ఐదుసార్లు మంత్రిగా కూడా చేశారు. శ్రీకాకుళం జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా 193 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతముంది. అపార మత్స్య సంపద ఉత్పత్తి అయ్యే భావనపాడు వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మించమని ఎప్పటి నుండో అక్కడి

మత్స్యకారుల డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్లు దాటినా ప్రభుత్వం ఎందుకు దీనిని పూర్తి చేయలేదన్నది ధర్‌ఆన తేల్చుకోవాలి. ఎవరు దీనికి అడ్డుపడ్డారో కూడా ధర్మాననే తేల్చాలి. ప్రాజెక్టులు పూర్తి కాకపోవ డానికి, తాగు నీటికి కటకటలాడడానికి కారణమెవరన్నది కూడా ధర్మానకు తెలియంది కాదు. నిజానికి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదు కానీ, చేసిన అన్యాయమే ఎక్కువ. సముద్ర తీరాన్ని మొత్తం కాలుష్య కారక పరిశ్రమలతో కలుషితం చేసేస్తున్నారు. భూగర్భ జలాలు సైతం కలుషితమై తాగడానికి కూడా నీరు లేక కొన్ని గ్రామాల్లో ప్రజలు తమను తరలించాలని వేడుకుం టున్నారు. స్వంత గ్రామాల నుండే బయటకు పోవాలని కోరుకునేంత తీవ్రంగా కాలుష్యం వెదజల్లబడు తోంది. ఇది చాలదన్నట్లు దేశమంతా తిరస్క రించిన, ప్రమాదకరమైన కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంటును ఉత్తరాంధ్ర నెత్తిన రుద్దుతున్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై అంత ప్రేమున్న ధర్మాన ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కన్నా ముందు ఈ కాలుష్యం నుండి ఉత్తరాంధ్రను, తన స్వంత జిల్లాను కాపాడుకోవాలనుకుంటే ఎవరు కాదంటారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయకుండా తీరని ద్రోహం చేస్తోంది. హక్కుగా రావలసిన ఉత్తరాంధ్ర, రాయల సీమలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వలేదు. పదేళ్లయినా ఇంకా విద్యా సంస్థల నిర్మాణం పూర్తి చేయ లేదు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణమే ప్రారంభం కాలేదు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఇవ్వలేదు. సరికదా ఉన్న రైల్వే డివిజన్‌నే ఎత్తేయాలని నిర్ణయించింది. వీటిపై ఎప్పుడైనా వైసిపి ప్రభుత్వం కేంద్రాన్ని నిలేసిందా అంటే అతీ లేదు. మూడున్నరేళ్లుగా మూడు రాజధానులతో కాలక్షేపం చేశారు. ఇప్పుడు విశాఖను రాజధాని చేస్తామని అంటున్నారు. ధర్మాననేమో ప్రత్యేక ఉత్తరాంధ్ర అంటున్నారు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వైసిపిదే. సమస్యలను సూటిగా పరిష్కరించి, సూటిగా తమ లక్ష్యాన్ని చెబితే బాగుంటుంది. అంతేగానీ ప్రజలతో చెలగాటమాడితే వారు తగిన సమయంలో తగు విధంగా బుద్ధి చెబుతారు.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ప్రజల వైపా..గుజరాత్ మార్వాడీల వైపా

రాష్ట్ర రాజకీయ పార్టీలు తేల్చుకోవాలి

విద్యార్థి బస్సు యాత్రను అడ్డుకోవడం దుర్మార్గం

తొడగొట్టిన ఎమ్మెల్యే బాలయ్య ముందు నిలబడాలి

యువజన, విద్యార్థి ఉద్యమాల్లో కలిసి రావాలి

హిందూపురం సభలో సిపిఎంనేత మధు, చలసాని శ్రీనివాస్



**హిందూపురం,జనవరి20(సమ సమాజం):** భావితరాల భవిష్యత్తు కోసం యువజన, విద్యార్థి సంఘాలు కలిసి రాష్ట్రానికి ప్రత్యేక హెదా, విభజ హామిలను నెరవేర్చాలని బస్సుయాత్రచేపడితే అడ్డుకుంటారా అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి. మధు, ప్రత్యేక హెదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్‌లు మండిపడ్డారు. కేంద్రాన్ని నిలదీయలేని సిఎం జగన్ విద్యార్థుల ఉద్యాన్ని అడ్డుకునే హక్కులేదన్నారు. నల్లజీవోను అడ్డుపెట్టుకుని చేస్తున్న కుట్రలను సాగనీయమని వారు హెచ్చరించాఉ. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సు యాత్ర చేపడితే దీనికి మద్దతు ఇవ్వాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నల్ల జిఓలను అడ్డుపెట్టుకుని ఆపడానికి ప్రయత్నం చేస్తున్నారని, యువశక్తిని ఆపే శక్తి ఎవరికి లేదని పేర్కొన్నారు.. ప్రత్యేక హెదా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ... ప్రత్యేక హెదా ఆంధ్రుల హక్కు అనే నినాదంతో శుక్రవారం ఉదయం విద్యార్థి, యువజన సంఘాలు, ప్రత్యేక హెదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో హిందూపురంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ల అధ్యక్షత వహించగా,ముఖ్య అథితులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మధు, ప్రత్యేక హెదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, డివైఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార న్, పిడిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశన్న, ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు సాకే నరేష్, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్నా బీజేపి ద్రోహనికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలి అన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టి అన్యాయం చేశారని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామన్న హమీని బిజేపి ఎనిమిది సంవత్సరాల నుంచి తీరని ద్రోహం చేశారని వాపోయారు. పోలవరం జెక్టు పూర్తి బాధ్యత చూడాల్సిన కేంద్రం నేటికీ పూర్తి చేయలేదని తెలిపారు. బస్సుయాత్ర చేపడితే దీనిపైన ఉక్కు పాదం మోపడానికి మీకు మనసు ఎలా వచ్చిందని సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం కోసం ప్రత్యేకపై పోరాటం అంటూ అధికారంలోకి వచ్చిన అనంతరం మాట మార్చి మోదీకి మోకరిల్లారని మండిపడ్డారు. చివరకు కేంద్రం తీసుకోస్తున్న నల్ల చట్టాలను అమలు చేయడానికి తహతహలాడుతున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రల్లోనే బిజెపి తీసుకోస్తున్న చట్టాలను వ్యతిరేకిస్తే వైసిపి ప్రభుత్వం మాత్రం మేము ముందు అమలు చేస్తామని ముందుంటున్నారు. ఇప్పటికైన తన తప్పును తెలుసుకుని ముఖ్యమంత్రి యువజన, విద్యార్థులు రాష్ట్ర భవిష్యత్తు కోసం తలపెట్టిన బస్సు యాత్రకు అనుమతులు ఇవ్వాలన్నారు. లేదంటే ప్రజాద్రోహిగా చరిత్రలో నిలచిపోతారన్నారు. వైసిపి, డిజిపిలు కలిసి అ సుమతి నిరాకరించడ పై కోర్టుకు వెళ్ళానున్నారు. న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం తాము చేపట్టిన బస్సు యాత్రను ఆపే ప్రసక్తే లేదన్నారు. ప్రత్యేక హెదా కోసం ఎంతటి ఉద్యమానికైన సిద్ధం అని చెప్పిన పవన్ ఇప్పుడు పత్తా లేకుండా పోయారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉండే అన్ని అన్ని రాజకీయ పార్టీలు వారి జెండాలను, అజెండాలను పక్కన పెట్టి యువజన, విద్యార్థి లోకం తలపెట్టి ధర్మ యుద్ధనికి మద్దతు ఇస్తు ముందుకు రావాలన్నారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతు విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో ప్రత్యేక హోదా విభజన హామీలపై చేపట్టిన బస్సు యాత్రకు అనుమతి ఇవ్వకుండా రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పైసిపికి కొమ్ముకాస్తూ తన సొంత నిర్ణయాలతో భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. హిందూపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా తమకు మద్దతు తెలపాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపించే విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం ప్రవర్తిస్తుందంటూ ఎద్దేవా చేశారు. పాచిపోయిన లడ్డు, దక్షిణభారత దేశానికి జరిగిన అన్యాయంపై పవన్ కళ్యాణ్ గతంలో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగ చలసాని గుర్తు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ కలిసి విభజన హామీల కోసం పోరాటం చేయాలని, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం తుదివరకు తాము పోరాటం చేస్తామని చలసాని శ్రీనివాస్ స్పష్టం చేశారు. అదే విధంగా కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సైతం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రల అభివృద్ధి కోసం బందేల్ ఖండ్ తరహా ప్యాకేజి అంటు సంవత్సరానికి రూ.50కోట్లు చొప్పున మూడు సంవత్సరాలు ఇచ్చి కేంద్రం చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్రంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలు ప్రజల వైపు ఉంటారా... గుజరాతీ మార్వాడీల వైపు ఉంటారా... తేల్చుకోవాలన్నారు. న్యాయస్థానం అనుమతి ఇచ్చిన వెంటనే హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సు యాత్ర చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తలవంచి తీరుతామని విద్యార్థినేతలు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రత్యేక హెదా కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటం తీవ్ర రూపం చేస్తా మని హెచ్చరించారు. ఈ యాత్రను చేపడుతున్నది ఓట్ల కోసం... నోట్ల కోసం, అధికారం కోసం చేపడుతున్నది కాదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చేపడుతున్నామన్నారు.

# జగిత్యాల మాస్టర్ ప్లాన్ తొలగించే వరకు పోరు

రైతులు కడుపుమండి రోడ్డెక్కితే రాజకీయమంటారా

మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి




**జగిత్యాల, జనవరి20(సమ సమాజం):** జగిత్యాల మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ను పూర్తిగా తొలిగించే వరకూ రైతుల పక్షాన పోరాడుతామని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రకటించారు. రైతులు కడుపు మండి రోడ్డెక్కితే రాజకీయమంటారా అని మండిపడ్డారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణం పరిసర గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటు చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. నాలుగు నెలల క్రితం మాస్టర్ ఎ÷-లాన్ కోసం గ్రామ పంచాయతీల నుంచి తీర్మానాలు చేశారని, ఇప్పుడు వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. తాను తప్పు మాట్లాడినట్లయితే దేనికైనా సిద్ధమని, వాస్తవాలు చెప్పటమే తన బాధ్యతని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జీవో 238ను రద్దు చేయాలని డిమాండ్?చేశారు. మాస్టర్ ఎ÷-లాన్ పై కమిటీ వేసి గ్రామాలను తొలగించాలని కోరారు. మాస్టర్ ఎ÷-లాన్ నోటిఫికేషన్ తో 6 గ్రామాల రైతులు, ప్రజలు15 రోజులుగా ఆందోళనలో ఉన్నారని చెప్పారు. రైతులు కడుపు కాలి రో÷-డడెక్కితే రాజకీయం చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకే జగిత్యాల మున్సిపాలిటీ.. మాస్టర్ ఎ÷-లాన్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేసిందని చెప్పారు. జగిత్యాల మున్సిపాలిటీ రద్దు తీర్మానం పొంగుతున్న పాల మీద నీళ్లు చల్లినట్లు మాత్రమే అని వ్యంగ్యంగా మాట్లాడారు.

# పూర్తి కావస్తున్న సెంట్రల్ విస్టా పనులు

కొత్త పార్లమెంట్ భవనాల ఫోటోలు విడుదల

**న్యూఢిల్లీ, జనవరి20(సమ సమాజం):** దేశ రాజధాని ఢిల్లీలో నిర్మిస్తున్న కొత్త పార్లమెంట్ భవనాన్ని ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. వేలకోట్లు కర్చు చేసి అద్భుతంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కొత్త పార్లమెంట్‌కు చెందిన లేఅవుల్, ఫోటోలను ప్రభుత్వం విడుదల చేసింది. నూతనంగా నిర్మించిన పార్లమెంట్ సముదాయ భవనాన్ని పార్లమెంట్ సెషన్ రెండవ భాగంలో ఓపెన్ చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే పనులు పూర్తి కాకపోవడంతో మార్చిలో ఈ బిల్డింగ్‌లను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ విస్టా రీడెవలప్మెంట్ ప్రణాళికలో భాగంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఈ పనులు చేపడుతోంది. అత్యంత విశాలమైన హాల్స్, లైబ్రరీతో పాటు పార్కింగ్‌కు కావాల్సినంత స్థలాన్ని కల్పిస్తున్నారు. హాల్స్, ఆఫీసు రూములన్నీ ఆధునిక టెక్నాలజీకి తగ్గట్టు నిర్మించారు. కొత్త పార్లమెంట్ భవనంలో 888 సీట్లు కెపాసిటీతో లోక్‌సభ హాల్‌ను నిర్మించారు. ఇక రాజ్యసభ హాల్‌ను లోటస్ థీమ్ తరహాలో నిర్మించారు. రాజ్యసభలో 384 మంది సభ్యులు కూర్చునే రీతిలో దీన్ని కట్టారు. ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ భవనాల సమీపంలోనే కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌ను నిర్మించారు. కొత్త బిల్డింగ్ 65వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. అన్ని హంగులతో కాన్స్టిట్యూషన్ హాల్‌ను తీర్చిదిద్దారు. లేటెస్ట్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీతో అన్ని ఆఫీసుల్ని నిర్మించారు. కమిటీ రూముల్లో అత్యాధునిక ఆడియో విజువల్ సిస్టమ్స్ ఉంటాయి.



# అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు



వయసుతో పనిలేకుండా పరీక్షలు చేయించుకోవాలి

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సూచన

**హైదరాబాద్, జనవరి20(సమ సమాజం):** కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు ఒక వరం లాంటిదని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వయస్సుతో పని లేకుండా ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. కళ్ల ఆపరేషన్ అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని వెల్లడించారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు.కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి గన్ బజార్ లో శుక్రవారం కంటి వెలుగు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రాల్లో చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించిందని పేర్కొన్నారు. వంద రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగును గ్రామాలు, బస్తీలు, కాలనీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్య ఉన్న వారికి ఉచితంగానే పరీక్షలు, మందులు, కళ్ళద్దాల పంపిణీ చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి కంటిచూపు ప్రధానమైనదని తెలిపారు. అంధత్వం లేని రాష్టాం÷-రగా తీర్చిదిద్దడానికి కిందిస్థాయి వరకు కంటి వెలుగును తీసుకెళు న్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఇచ్చిన వరం కంటి వెలుగు అని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లు ఖర్చుపెడుతుందని తెలిపారు.

# రోజ్‌గార్ మేళాలలో 71వేల మందికి లేఖలు

వీడియో కాన్ఫరెర్స్ ద్వారా ప్రదాని మోడీ పంపిణీ




**న్యూఢిల్లీ, జనవరి20(సమ సమాజం):** రోజ్ గార్ మేళాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 71,000 మంది అభ్యర్థులకు అప్పాయింట్‌మెంట్ లెటర్లను ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం వీడియో కాన్షరెన్స్ ద్వారా పంపిణీ చేశారు. కేందప్రభుత్వ శాఖల్లో జూనియర్ ఇంజనీర్లు, లోకో పైలట్లు, టెక్నీషియన్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు,కానిస్టేబుళ్లుగా చేరే అభ్యర్థుల రిక్రూట్‌మెంట్లకు నియామక పత్రాలను పంపిణీ చేయడం ద్వారా ప్రధాని మోదీ రోజ్ గార్ మేళాను ప్రారంభించారు.రోజ్‌గార్ మేళాతో ఉపాధి కల్పన, యువతకు సాధికారత లభిస్తుందని ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఉపాధి మేళా ద్వారా యువత సాధికారత సాధిస్తూనే, దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యానికి భరోసా కల్పిస్తోంది. స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, టీచర్, నర్సు, డాక్టర్, సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్, పర్సనల్ అసిస్టెంట్, మల్టీ టాస్క్ స్టాఫ్ లకు నియామక పత్రాలను ప్రధాని అందజేశారు.ప్రధాని మోదీ గత ఏడాది నవంబర్ 22వతేదీన 71,000మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో 75,000మందికి పైగా ఉద్యోగులను నియమించారు.

# లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా బిజెపి పాదయాత్ర

**చెన్నై,జనవరి20(సమ సమాజం):** లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర బీజేపీ వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై నిర్ణయించారు. ఏప్రిల్ 14 తమిళ సంవత్సరాది రోజున తూత్తుకుడి జిల్లా తిరుచెందూర్ నుంచి చెన్నై వరకు 117 రోజులు ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఒక్కో నియోజకవర్గంలో మూ్డ్రోజులు రోజుకు 20 నుంచి 28 కి.మీ మేర ప్రయాణం చేయాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు.

# 22న పోలీస్ ఉద్యోగాల అర్హత పరీక్ష




భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు

నిముషం ఆలస్యం అయినా అనుమతి నిరాకరణ

**విజయవాడ, జనవరి20(సమ సమాజం):** పోలీసు శాఖలో ఉద్యోగం.. హోదాకు చిహ్నం. మంచి జీతం, సమాజంలో గౌరవంతో పాటు కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉండడంతో పోలీస్ ఉద్యోగం అంటే యువతకు క్రేజీగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఈనెల 22న ప్రిలిమినరీ పరీక్ష జరగనుంది. ఓసీ అభ్య ర్థులకైతే 40శాతం మార్కులు కనీస అర్హత., బీసీలైతే 35 శాతం, ఎస్సీ, ఎస్టీ అయితే 30శాతం కనీస మార్కులు సాధించాలి. పోటీ తీవ్రతను బట్టి కటాఫ్ మార్కులు నిర్ణయిస్తారు. కానిస్టేబుల్ నియామక పక్రియలో భాగంగా ఈనెల 22న అర్హత పరీక్ష నిర్వంహించనున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9గంటలకే అనుమతిస్తారు. 9.30 గంటల్లోపు బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారు. 9.30 గంటలకు ఓఎంఆర్ షీట్ అందిస్తారు. దానిలో ఉన్న అభ్యర్థి వివరాలు సరిచూసు కోవాలి. వత్యాసాలు ఉంటే వెంటనే ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకువెళ్లాలి. 9.55 గంటల కు ప్రశ్నపత్రం బుక్‌లెట్ ఇస్తారు. రెండోకాలంలో బుక్‌లెట్ సంఖ్యను వేయడంతో పాటు ఆయా సంఖ్యలను దిగువన ఉన్న గడిలో నింపాలి. బుకెలెట్ కోడ్‌ను మూడో కాలమ్‌లో రాయాలి. 10 గంటలకు ప్రశ్నపత్రం బుక్‌లైట్‌ను తెరిచి సమాధానాలను ఓఎంఆర్ సీట్‌లో ఉన్న ఆయా గడుల్లో బాల్ పాయింట్ (బ్లూ, బ్లాక్ నలుపు) పెన్నుతో బబ్లింగ్ చేయాలి. పది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం గా వచ్చినా అనుమతించరు. ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా ఖాళీలకు సంబంధించి అభ్యర్థులు దరఖాస్తు చేసు కున్నారు. ఈ నెల 22న జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను ఆయా జిల్లాల్లో ఎస్పీలు పరిశీలించారు. కేంద్రాల పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాలు గుర్తించేలా ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గతానికి భిన్నంగా పోలీసు కానిస్టేబుళ్ల నియామక పక్రియల్లో అధికారులు కొన్ని మార్పులు చేశారు. గతంలో దేహదారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించి నవారికి రాత పరీక్షకు అనుమతించి, అందులో అగ్రభాగాన నిలిచిన వారికి ఉద్యోగావకాశం కల్పించేవారు. గత రిక్రూట్‌మెంట్ నుంచి ఈపక్రియలో మార్పులు చేసిన పోలీసు శాఖ మూడు దశల్లో పరీక్షలు నిర్వహించి అందులో విజయం సాధించిన వారికి ఉద్యోగావకాశాలను కల్పించనుంది. ముందుగా ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించి అర్హత సాధించేవారికి దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా 1600 మీటర్ల, 100 మీటర్లు పరుగుపందెం, లాంగ్ జంప్‌లో ప్రతిభ కనపరిచేవారికి తుది రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 200 మార్కులకు మూడు గంటల పాటు జరుగుతుంది. ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది. వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు ముందస్తుగానే డౌన్‌లోడ్ చేసుకోవడం మంచిది. పరీక్షలో వీలైనన్ని ఎక్కువ మార్కులు సాధించడం మంచిది. ఇప్పటికే ప్రిపరేషన్ పూర్తయిన వారు రివిజన్ చేసుకోవాలి. ముఖ్యంగా అర్థమేటిక్‌కు సంబంధించిన శాతాలు, లాభనష్టాలు, నిష్పత్తి-అనుపాతం, కాలం-దూరం, కాలం-పని, సూక్ష్మీకర ణాలు, సరాసరి అంశాలు చూసుకుంటే సరిపోతుంది. రీజనింగ్‌కు సంబంధించి కోడింగ్, డీ కోడింగ్, దిక్కులు, క్యాలెండర్, గడియారాలు, పాచికలు, మిస్సింగ్ సంఖ్యలపై పూర్తి అవగాహన పెంచుకోవడం అవసరం. జనరల్ స్టడీస్ విషయానికి వస్తే బయోలజీ విభాగంలో పిండి పదార్థాలు, మాంసకృత్తులు, విటమిన్లు, వ్యాధులు తదితర అంశాలను, రసాయన శాస్త్రానికి సంబంధించి అణువులు, ఆవర్తన పట్టిక తదితర అంశాలు సరిచూసుకోవాలి. చరిత్ర, ఆర్థిక శాస్త్రాలకు సంబంధించి జాతీయ ఆదాయం, పేదరికం- నిరుద్యోగం, స్వాతంత్ర్య సంగ్రామం, ఆధునీక భారతదేశ చరిత్ర, పన్నులు తదితర అంశాలను, రాజనీతి శాస్త్రంలో భారత రాజ్యంగం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థతోపాటు కరెంట్ ఆ÷ర్స్‌కు సంబంధించి పరీక్షకు మూడు నెలలు ముందు నుంచి ఉన్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, ఏపి వర్గానికి చెందినవి వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఇంగ్లీష్‌కు సంబంధించిన ఆర్టికల్స్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్ వంటి అంశాలను బాగా చూసుకోవాలి. వీటిపై పట్టు సాధిస్తే కనీస అర్హత మార్కులు కచ్చితంగా సాధించేందుకు అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# గల్లంతైన ముగ్గురి మృతదేహాల గుర్తింపు



(మొదటి పేజి తరువాయి) హైదరాబాద్, జనవరి20(ఆర్ఎన్ఎ): సికింద్రాబాద్ డెక్కన్ మాల్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. వీరి మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి గుర్తుపట్టలేని విధంగా కాలిపోయి బూడిద అయినట్లు తెలుస్తోంది. ఎముకలు, టీత్ పరీక్ష ద్వారానే ఈ బాడీస్‌ను గుర్తించే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. గురువారం అగ్నిప్రమాదం సంభవించినప్పుడు లోపల చిక్కుకున్న నలుగురిని సిబ్బంది కాపాడారు. అయితే వసీం, జునైద్, జహీర్ అనే ముగ్గురు మాత్రం షెట్టర్లు మూసేందుకు మంటల్లోనే లోపలికి వెళ్లారు. రాత్రి వరకు వాళ్ల ఆచూకీ తెలియరాలేదు. దీంతో శుక్రవారం ఉదయం మళ్లీ అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. అయితే ఇవి వారివేనా కాదా అని నిర్ధారించాల్సి ఉంది. మరోవైపు ఘటనా స్థలంలోనే గల్లంతైన యువకుల ఫోన్ సిగల్స్ చూపిస్తున్నాయని అధికారులు తెలిపారు. రామ్‌గోపాల్‌పేటలోని డెక్కన్ నైట్‌వేర్ స్పోర్ట్స్ షోరూంలో గురువారం ఉదయం 11 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి విదితమే. అప్పటి నుండి మంటలను అదుపు చేయడానికి సిబ్బంది శ్రమిస్తూనే ఉన్నారు. ఘటన స్థలంలో 30 ÷రిరజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయి. సెల్లార్ నుంచి ఇంకా మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. షాపింగ్ మాల్ పక్కన ఉన్న మరో బిల్డింగ్‌కు కూడా మంటలు అంటుకున్నాయి. అయితే సికింద్రాబాద్ డెక్కన్ మాల్ అగ్ని ప్రమాదంలో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా దొరకలేదు. స్టోర్స్ లో పనిచేస్తున్న వసీం, జునైద్, జహీర్ ఏమైపోయారన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. బీహార్ కు చెందిన ఆ ముగ్గురు ఏడాదిగా స్టోర్స్ లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం నుంచి బయటపడ్డ నలుగురు వసీం, జునైద్, జహీర్ లోపలే ఉన్నట్లు చెప్పడంతో వారిని రక్షించేందుకు రెస్క్యూ టీం అన్ని ప్రయత్నాలు చేసింది. అయినా ఫలితం లేకుండా పోయింది. మరోవైపు ముగ్గురు కూలీల కుటుంబసభ్యుల నుంచి అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. పోలీసులు ఫోన్ సిగ్నల్ ఆధారంగా వారిని ట్రేస్ చేసే ప్రయత్నం చేయగా మొబైల్ సిగ్నల్స్ ఆ ఏరియాలోనే గుర్తించారు.

## అగ్నిప్రమాద భవనం కూల్చివేతరకు రంగం సిద్ధం

(మొదటి పేజి తరువాయి) స్లాబులు క్రాస్ అయినట్లు కూడా గమనించారు. కింద ఎ÷-లోర్లు బాగా డ్యామేజీ కావడంతో రిపేర్ చేసేందుకు అవకాశం తక్కువని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్ ను కూల్చేయాలని నిర్ణయించారు. అన్ని అనుకున్నట్లు జరిగితే శనివారం జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయనున్నారు. మాదాపూర్ ప్రాంతంలో గతంలో అక్రమ నిర్మాణాలను కూల్చిన ఏజెన్సీకే బాధ్యతలు అప్పగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మాలిక్ ట్రేడింగ్ అండ్ డీమాలిషన్ సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వారికే కూల్చివేత పనులు అప్పగించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. మంటలను ఆర్పేందుకు జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఫైర్ టెండర్లను అధికారులు ఉపయోగించారు. మంటలు అదుపులోకి రావడానికి 150 మంది ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. గల్లంతైన ముగ్గురు యువకులు అగ్ని ప్రమాదంలో సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. వారంతా మంటల్లో కాలిపోయి ప్రాణాలు విడిచినట్లు సమాచారం. డ్రోన్ కెమెరాల్లో రికార్డైన విజువల్స్ ఆధారంగా బిల్డింగ్ వెనుక భాగంలో వారి డెడ్ బాడీలను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పరిస్థితి సమీక్షించారు. బిల్డింగ్ లోపల ఇంకా మంటలు అదుపులోకి రాలేదని ఫైరింజన్ల సాయంతో ఆర్పే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. లోపలి నుంచి పొగ, వేడి వస్తుండటంతో ఎవరూ లోపలికి వెళ్లలేకపోతున్నారని కలెక్టర్ చెప్పారు. మరోవైపు.. బిల్డింగ్ లోపల డెడ్ బాడీస్ ఉన్నాయో లేదో ఇప్పుడే చెప్పలేమని అన్నారు. వేడి పూర్తిగా తగ్గాక బిల్డింగ్ ను కూల్చడంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అప్పటి వరకు పరిసర ప్రాంతాల వారిని అనుమతించబోమని స్పష్టం చేశారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక నష్టపరిహారం గురించి ఆలోచిస్తామని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం కాదని విద్యుత్ శాఖ అధికారులు నిర్ధారించారు.

## తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్

(మొదటి పేజి తరువాయి) పేర్కొన్నారు. హైదరాబాద్ లోని చందన్‌వెల్లి, ఎఫ్ఏబీ సిటీ, ఫార్మా సిటీల్లోని డేటా సెంటర్లలో దశల వారీగా పెట్టుబడులు పెట్టనుంది.

## రైతు ఉద్యమాల వెనక కాంగ్రెస్, బిజెపి కుట్రలు

(మొదటి పేజి తరువాయి) శ్రావణి ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గం.. రద్దు తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానం కాపీని ప్రభుత్వానికి అందిస్తామని తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ ఛైర్మన్ శ్రావణి.. తాము ప్రజల వైపే ఉంటామని .. రైతులు ప్రతిపక్షాల వలలో పడొద్దని చెప్పారు. రైతులకు ఆమోదయోగ్యం కానిది ఏదైనా తమకు ఆమోద యోగ్యం కాదన్నారు.మాస్టర్ ప్లాన్ ను అడ్డం పెట్టుకుని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు. 1996లో కాంగ్రెస్ హయాంలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ తప్పుల తడకగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి హయాంలో జగిత్యాల టౌన్ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ పై చర్చించడానికి జీవన్ రెడ్డి ఇంటికి వెళ్ళడానికి సిద్ధమన్నారు. మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమేనని..ఈ విషయం జీవన్ రెడ్డికి ఎందుకు అర్థం కాలేదో చెప్పాలన్నారు. ఇకనైనా జీవన్ రెడ్డి రైతులను రెచ్చగొట్టడం ఆపాలని హితవు పలికారు. రైతుల ఆందోళన వెనుక బీజేపీ, కాంగ్రెస్ నేతలున్నారని ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించారు. రైతులకు అన్యాయం చేస్తోంది ఆ రెండు పార్టీలేనన్నారు. రైతుల ముసుగులో రాజకీయం చేస్తున్నారని సంజయ్ విమర్శించారు. మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని తీర్మానం చేస్తున్నామన్నారు. ఇకనైనా రైతులు ఆందోళనలు ఆపాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు. అలాగే కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఛైర్మన్ జాహ్నవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయాలని తీర్మానం చేసింది. సమావేశానికి హాజరైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా దాన్ని ఆమోదించారు. ముసాయిదా తయారు చేసిన డిజైన్ డెవలప్ మెంట్ ఫోరం, డీటీసీపీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానం కాపీతో పాటు కొత్త మాస్టర్ ప్లాన్ ను ప్రభుత్వానికి పంపారు. మాస్టర్ ప్లాన్‌లో తప్పులు ఉన్నందునే రైతులు ఆందోళన చేస్తున్నారని కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ జాహ్నవి అన్నారు. దాన్ని గతంలోనే తాము తిరస్కరించామని చెప్పారు. ఈ విషయంలో కొన్ని ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. విలీన గ్రామాలను ఇండస్ట్రియల్ జోన్ లో చేర్చేందుకు ఏ మాత్రం అంగీకరించమని జాహ్నవి స్పష్టం చేశారు. రైతుల వెంటే తాము ఉంటామని, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. 60 రోజుల్లో స్వీకరించిన అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపించామని, ఎట్టి పరిస్థితుల్లోను గ్రామాలను ఇండస్ట్రియల్ జోన్ లో చేర్చమని జాహ్నవి స్పష్టం చేశారు.

## ఆగస్టాటికి 10 లక్షల మందికి ఉద్యోగాలు




(మొదటి పేజి తరువాయి) చేయనుందని కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలో యువశక్తి చాలా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు ఒక ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో చేయాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన రిక్రూటర్లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సంభాషించారు. 'రోజ్‌గార్ మేళా' మన సుపరిపాలనకు గుర్తింపుగా మారిందని మోడీ అన్నారు. తమ వాగ్దానాలను నిలబెట్టుకుంటున్నామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. తాము నిరంతరం ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామన్న ప్రధాని... మౌలిక సదుపాయాల అభివృద్ధితో అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.

## రాను..రానంటూనే..!
# గాంధీభవన్ మెట్లెక్కిన కోమటిరెడ్డి

(మొదటి పేజి తరువాయి) తెలంగాణ కాంగ్రెస్‌కు ఇన్‌చార్జిగా మాణిక్ రావ్ ఠాక్రే ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. తెలంగాణ కాంగ్రెస్‌లో ఉన్న అసంతృప్తులను చల్లార్చేందుకు ఆయన గాంధీభవన్ లో కాంగ్రెస్ నేతలతో సమావేశయ్యారు. ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి పార్టీ నేతలు, అనుబంధ సంఘాలను పూర్తిగా సమాయత్త పర్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రచారం, ఎన్నికల నిర్వహణ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీలతో గాంధీభవన్‌లో మాణిక్ రావ్ విడివిడిగా భేటీ అయ్యారు. రేవంత్‌రెడ్డి, ఇంచార్జి కార్యదర్శులతో సమావేశమయ్యారు. శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ కార్యవర్గాలతో విడివిడిగా సమావేశమవుతారు.



## పర్యావరణ హిత టూరిజం సర్కార్ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి) మహబూబ్‌నగర్, జనవరి 20 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో బాధ్యతా యుతమైన, పర్యావరణ హిత టూరిజాన్ని ప్రోత్సహిస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా అటవీ ప్రాంతాలు, టైగర్ రిజర్వుల సమీపంలో మరిన్ని ఎకో టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో పూర్తయిన వివిధ ఎకో టూరిజం ప్రాజెక్టులను మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో అద్భుత, ప్రకృతి రమణీయమైన ప్రాంతాలు ఒక్కొటొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. వాటి ప్రత్యేకతను కాపాడుతూనే, ప్రజలకు దగ్గర చేసే ప్రయత్నం చేస్తామన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో మన్ననూరు వద్ద ఎకో టూరిజం రిసార్ట్, ఆరు కాటేజీలు, ఎనిమిది కొత్త సఫారీ వాహనాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పర్యాటకుల సమక్షంలో మంత్రి ప్రారంభించారు. పర్యాటకులు ఒక రోజు పాటు అమ్రాబాద్‌లో గడిపేందుకు వీలుగా రూపొందించిన టైగర్ స్టే ప్యాకేజీ ఇకపై ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేందుకు వీలుగా పోర్టల్‌ను ప్రారంభించారు. అమ్రాబాద్ వచ్చే సందర్శకులకు సేవలు అందించేందుకు కొత్తగా శిక్షణను ఇచ్చిన గైడ్లు ఇకపై అందుబాటు లో ఉంటారని అటవీ శాఖ ప్రకటించింది. అటవీ పర్యవేక్షణ నేరుగా చేసేందుకు వీలుగా కొత్తగా 10 లైవ్ నిఘా కెమెరాలు నేటి నుంచి పనిచేయటం మొదలైంది. స్థానిక గిరిజన, చెంచు మహిళలకు ఉపాధి కల్పించే జ్యూట్ బ్యాగుల తయారీ, హెల్త్ క్లినిక్, ప్లాస్టిక్ రీ సైక్లింగ్ సెంటర్, బయోల్యాబ్‌లను సందర్శించిన మంత్రి, అక్కడ పనిచేసే వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్రాబాద్‌తో పాటు అటవీ ప్రాంతాల్లో పర్యటించే, ప్రయాణించే ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి కోరారు. అన్ని అడవులు ఎ÷-లాస్టిక్ ఫ్రీ జోన్లుగా ప్రకటించామని, వన్యప్రాణులకు హాని చేసే ఎలాస్టిక్ అడవుల నుంచి దూరంగా ఉంచాలని తెలిపారు. జాతీయ సంపదలు అయిన అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో ఎంపీ రాములు, విప్ గువ్వల బాలరాజు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, ఎఫ్డీసీ ఎండీ చంద్ర శేఖర్ రెడ్డి, అమ్రాబాద్ ఫీల్డ్ డైరక్టర్ క్షితిజ, నాగర్ కర్నూల్ డీఎఫ్ఓ రోహిత్, ఎఫ్డీఓలు నవీన్ రెడ్డి, బీ విశాల్, వై శ్రీనివాస్, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ మంత్రి వ్యాఖ్యల దుమారం

ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇటీవల గుణ జిల్లాలోని రుతియాయ్ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన సిసోడియా.. 'అందరూ బీజేపీలో చేరిపోండి. 2023లో జరిగే ఎన్నికల్లనో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుంది. బుల్డోజర్లు వచ్చేస్తాయ్. కుల్చివేతలు ఉంటాయ్.' అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. జనవరి 20న జరగనున్న రఘోఘర్ నగర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈ కామెంట్స్ చేశారు. అయితే, ఈ కామెంట్స్‌పై కాంగ్రెస్ నేతలు భగ్గమంటున్నారు. సిసోడియా వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ నేతల మాటలు శృతిమించుతున్నాయని ÷ర్ అయ్యారు. మంత్రి వ్యాఖ్యలు సరికాదని, జనవరి 20న జరిగే ఎన్నికల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నేత విజయ వర్గీయ అన్నారు.

## ఎపికి కేటాయించిన 15మంది ఇక్కడే తిష్ట

(మొదటి పేజి తరువాయి) ఫిర్యాదు చేశానని రఘునందన్ రావు అన్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి కార్యాలయానికి, డీఓపీటీకి కూడా లేఖ రాశామని చెప్పారు. ఏపీకి కేటాయించిన 15 మంది ఐఏఎస్ లు, ఐపీఎస్‌లు తెలంగాణలో పనిచేస్తున్నారని ఆరోపించారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన అధికారులు అక్కడే పనిచేయాలని అన్నారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ తో పాటే ఇతరులను కూడా వారికి కేటాయించిన స్థానాల్లో పంపించాలని రఘునందన్ రావు అన్నారు. డీజీపీని కూడా ఏపీ కేడర్ కు కేటాయించారని.. ఆయనను కూడా అక్కడికే పంపించాలని డిమాండ్ చేశారు. ఐఏఎస్ ల కేటాయింపు కేసుపై ఈ నెల 27న విచారణ జరుగుతుందని చెప్పారు. 13 మందిపై 13 సార్లు వేర్వేరుగా పిటిషన్లు, తీర్పులతో సమయం వృథా కాకుండా ఈ కేసు మొత్తాన్ని ఒకటిగా పరిగణించి తీర్పు ఇవ్వాలని కోరారు. వీరు ఇక్కడే తిష్ట వేయడంలో ఆంతర్యమేమిటని అన్నారు.మియాపూర్ భూ కుంభకోణంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పై సీఎస్ చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 78 కి సంబంధించిన భూముల కేటాయింపులో రంగారెడ్డి జిల్లా అమోయ్ కుమార్ పక్షపాత ధోరణి చూపించారని విమర్శించారు. 8 ఎకరాలు తీసుకున్న వ్యక్తికి ఒక న్యాయం..40 ఎకరాలు తీసుకున్న వ్యక్తికి మరో న్యాయమా అని ప్రశ్నించారు. కలెక్టర్ అమోయ్ కుమార్ అందరికీ ఒక న్యాయం చేయరా అని అన్నారు. తమ లేఖను ఫిర్యాదుగా పరిగణించి కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీఎస్ ను కోరారు. రిలీవ్ అయ్యాక కాల్ చేయగానే లిఫ్ట్ చేశారని అన్నారు.

# అక్రమ భవనాల కట్టడాలపై ఉన్నత స్థాయి కమిటీ

(మొదటి పేజి తరువాయి) ఉండటం వల్ల మంటలు తొందరగా అదుపులోకి రాలేదని అన్నారు. ' మంటలు పక్కన ఉన్న బస్తీకి వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకున్నామని వివరించారు. నిన్న అగ్ని ప్రమాదానికి గురైన కట్టడం లాంటివి 25 వేల వరకు హైదరాబాద్ నగరం లో ఉండవచ్చు . అక్రమ కట్టడాలను రాత్రికి రాత్రే తొలగించడం సాధ్యం కాద' ని ఆయన అన్నారు. అక్రమ కట్టడాల విషయంలో ఏం చేయాలి అన్నదానిపై ఉన్నత స్థాయి కమిటీ వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన కట్టడం నాణ్యత పై ఎన్ఐటీ ఆధ్వర్యంలోని కమిటీ తన నివేదికను త్వరలోనే సమర్పిస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కట్టడాల విషయం లో ఏం చేయాలన్న దానిపై అఖిల పక్ష సమావేశం కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రమాద ఘటన పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారని, డబ్బుల కోసం అక్రమ కట్టడాలు క్రమబద్ధీ కరిస్తున్నారని బాధ్యతా రహితంగా మాట్లాడడం శోచనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఒక్క భవనాన్ని కూడా రెగ్యులరైజ్ చేయలేదని అన్నారు. భవనాల క్రమబద్ధీకరణ పథకం పై కోర్టు స్టే ఉన్నదని కిషన్ రెడ్డి కి తెలియదా అని నిలదీశారు.హైద్రాబాద్ కు కిషన్ రెడ్డి ఒక్క పైసా తెచ్చింది లేదని విమర్శించారు. ' గుజరాత్ లో కూడా వంతెన కూలి 180 మంది మరణించారు.



కిషన్ రెడ్డి లాగా తాము రాజకీయాలు చేయలేదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కి గత ఎనిమిదేళ్లలో 65 వేల కోట్ల రూపాయలు కేటాయించామని, ఇంత అభివృద్ధి గతంలో ఎప్పుడైనా జరిగిందా అని ప్రశ్నించారు. గతం లో జరిగిన అన్ని ప్రమాదాల్లో బాధితులకు నష్ట పరిహారం అందజేశామని గుర్తు చేశారు. బీహార్ కు చెందిన వ్యక్తులు ఇక్కడ ప్రమాదం లో చనిపోతే సీఎం కేసీఆర్ స్వయంగా ఆ రాష్ట్రానికి వెళ్లి ఎక్స్‌గ్రేషియా చెక్కు లు ఇచ్చారని తెలిపారు.

# పంత్ నడవగలిగితే ఎందాకైనా తీసుకెళతా

## ఢిల్లీ క్యాపిటల్స్ హెచ్ కోచ్ రికీ పాంటింగ్



**న్యూఢిల్లీ, జనవరి 20 (సమ సమాజం):** కారు ప్రమాదంలో గాయపడిన టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్ ప్రస్తుతం కోలుకుంటున్నాడు. ఈ ఏడాది జరగనున్న ఐపీఎల్ కు పంత్ అందుబాటలో ఉండదని ఢిల్లీ క్యాపిటల్స్ డైరక్టర్ గంగూలీ ఇప్పటికే ప్రకటించాడు. అయితే పంత్ ప్రయాణం చేయడానికి సహకరిస్తే అతన్ని తమతో పాటు మ్యాచ్ లకు తీసుకువెళ్తామని ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ చెప్పాడు. పంత్ సేవలను కోల్పోవడం బాధకరమన్న పాటింగ్... అతని లాంటి సరదా మనిషి డగౌట్‌లో ఉంటే జట్టుకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డాడు. పంత్ ప్రయాణించగలిగితే ఐపీఎల్ జరిగినన్ని రోజులు అతన్ని డగౌట్‌లో పక్కనే కూర్చోబెట్టుకుంటామని చెప్పాడు. పంత్ త్వరగా కోలుకుని మళ్లీ మైదానంలోకి వచ్చి క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నట్లుగా పాటింగ్ తెలిపాడు. ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో కారు ప్రమాదంలో రిషభ్ పంత్ గాయపడ్డాడు. అతని తలకు రెండు గాట్లతో పాటు మోకాలిలోని లిగమెంట్లలో చీలిక ఏర్పడింది. ఈ గాయాల నుంచి పంత్ కోలుకోవడానికి కనీసం 9 నెలలు పడుతుందని డాక్టర్లు తెలిపారు. అతని మోకాలి లిగమెంట్లకు ముంబైలోని కోకిలా బెన్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స జరిగింది.

# నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే

## ఇరు జట్లు పట్టుదలతో గెలిచేందుకు వ్యూహాలు



రాయ్‌పూర్, **జనవరి 20 (సమ సమాజం):** ఉప్పల్ విజయంతో మరితం ఉత్సాహంగా రెండో వన్డేలోనూ గెలిచేందుకు రోహిత్ సేన రంగంలోకి దిగబోతోంది. శనివారం రాయపూర్ వేదికగా రెండో వన్డేకు ఇరు జట్లు రంగంలోకి దిగబోతున్నాయి. తృటిలో విజయం చేజార్చుకున్న న్యూజిలాండ్ జట్టు విజయం కోసం పట్టుదలగా ఉంది. చివరి నిముషంలో విజయాన్ని తృటిలో చేజార్చుకుంది. అయితే తొలివన్డేలో జరిగిన లోపాలను సరిదిద్దుకుని రోహిత్ సేన ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే రాయ్‌పూర్‌లో అడుగుపెట్టిన రోహిత్ సేనకు ఘన స్వాగతం దక్కింది. భారతదేశంలో క్రికెట్ ని ఎంతలా ఆరాధిస్తారో అందికీ తెలుసు. మ్యాచ్ టీవీల్లో వస్తుందంటేనే వదిలిపెట్టరు అలాంటిది.. ప్లేయర్లంతా తమ ఊరికి వచ్చి ఆడుతుంటే ఊరుకుంటారా..! ఊరంతా పండగ జరుపుకుంటారు. ఎయిర్ పోర్ట్ నుంచే ప్లేయర్లకి స్వాగతం పలుకుతారు. అలాంటి ఘటనే రాయ్ పూర్లో జరిగింది. న్యూజిలాండ్ తో జరగబోయే రెండవ వన్డేకోసం టీమిండియా రాయ్ పూర్ చేరుకుంది. దాంతో తమ అభిమాన క్రికెటర్లని చూసేందుకు ఫ్యాన్స్ ఎయిర్ పోర్ట్ కి పోటెత్తారు. ఎయిర్ పోర్ట్ నుంచి హోటల్స్ కి వెళ్లే రోడ్లన్నీ ఫ్యాన్స్ తో సందడిగా కనిపించాయి. ఎయిర్ పోర్ట్ సిబ్బంది శాలువాలు కప్పి ప్లేయర్లను ఆహ్వానించారు. తర్వాత ఛత్తీస్ గఢ్ ట్రెడిషనల్ డాన్స్ సూవా , పంతీ చేస్తూ వెల్ కం చెప్పారు. దీనికి సంబంధించిన వీడియాను బీసీసీఐ అధికారిక ట్విట్టర్ అకౌంట్లో పోస్ట్ చేసింది. ఇరు జట్ల మధ్య రాయ్‌పూర్‌లోని షాహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో రెండో మ్యాచ్ జరుగనుంది.

# స్లిమ్‌గా ఉండే వారు కావాలంటే ఫ్యాషన్ షోకు వెళ్లండి

## సెలెక్టర్ల తీరుపై మండిపడ్డ సునీల్ గవాస్కర్



**ముంబై, జనవరి 20 (సమ సమాజం)::** చేతన్ శర్మ నేతృత్వంలోని టీమిండియా సెలక్షన్ కమిటీ బ్యాట్స్ మెన్ సర్ఫరాజ్ ఖాన్‌ను పట్టించుకోవట్లేదని మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ మండిపడ్డాడు. గత కొంతకాలంగా రంజీ ట్రోఫీలో రాణిస్తున్నా అతన్ని టెస్ట్ టీంలోకి తీసుకోకపోవడంపై ఆయన తీవ్రంగా స్పందించాడు. ఆటగాళ్ల ఆకృతిని చూసి కాకుండా టాలెంట్ ఆధారంగా జట్టులోకి తీసుకోవాలని సెలక్టర్లకు సూచించాడు. స్లిమ్ గా ఉన్న ఆటగాళ్లు కావాలంటే.. ఫ్యాషన్ షోకి వెళ్లి అక్కడి మోడల్స్ కు బ్యాట్, బాల్ ఇచ్చి జట్టులోకి తీసుకోండని సన్నీ ఫైర్ అయ్యాడు. యోయో టెస్ట్ లో ఆటగాళ్లు లావుగా ఉంటే గేమ్ కు అన్ ఫిట్ అనే రూల్ ఉంది. గత కొంతకాలంగా ఆటలో రాణిస్తున్న సర్ఫరాజ్ ని సెలక్టర్లు జట్టులోకి తీసుకోకపోవడానికి కారణం కూడా అదే అంటున్నారు సీనియర్లు. అయితే, దీనిపై కొంత వ్యతిరేకత కూడా ఉంది. 'లావుగా ఉంటే సర్ఫరాజ్ ఆటలో ఎలా రాణించగలడు. ఫిట్ గా ఉన్నందునే సెంచరీల మీద సెంచరీలు కొడుతున్నాడు. ఫిట్ నెస్ అనేది వ్యక్తి ఆకారాన్ని బట్టి ఉండదు. క్రికెట్ లో ప్రతీ వ్యక్తి ఒకే రీతిలో ఉన్నాడా? యోయో టెస్ట్ ను ప్రామాణికంగా తీసుకొని ఆటగాళ్లను జట్టుకు దూరం చేయడం చాలా తప్పు' అంటూ సెలక్టర్లపై గవాస్కర్ విరుచుకు పడ్డాడు.

# బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం డానీ అల్వేస్ అరెస్ట్


## లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు



**బార్సిలోనా, జనవరి 20 (సమ సమాజం):** బ్రెజిల్ ఫుట్‌బాల్‌లో కలకలం మొదలైంది. లైంగిక వేధింపుల కేసులో బ్రెజిల్ డిఫెండర్ డానీ అల్వేస్ అరెస్ట్ అయ్యాడు. స్పెయిన్ పోలీసులు అతడిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఒక మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా ఆమెపై లైగింక దాడికి పాల్పడినందుకు డానీని అరెస్ట్ చేశారు. అనంతరం.. లైంగిక దాడి ఆరోపణల మీద డానీని పోలీసులు ప్రశ్నించారు. 'ఆ సమయంలో తాను ఆ క్లబ్‌లో కొంతమందితో కలిసి ఉన్నానని, కానీ తాను ఏ తప్పు చేయలేదని ఈ ఫుట్‌బాలర్ తెలిపాడు. నేను డాన్స్ చేస్తూ ఎంజాయ్ చేశాను. అంతేతప్ప ఇతరులకు ఏ ఇబ్బంది కలిగించలేదు. ఆ మహిళ ఎవరో నాకు తెలియదు. అలాంటప్పుడు నేను ఆమెతో అసభ్యకరంగా ఎలా ప్రవర్తించగలను ?' అని డానీ చెప్పుకొచ్చాడని స్థానిక వార్తా పత్రిక లా వాంగార్డియా వెల్లడించింది. డిసెంబర్ 31న స్పెయిన్‌లో బార్సిలోనా నైట్ క్లబ్‌లో డానీ, సదరు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె అనుమతి లేకుండా లోదుస్తుల్లో చేతులు పెట్టాడు. ఈ విషయాన్ని స్పానిష్ మీడియా బట్టబయలు చేసింది. ఆ మహిళ కూడా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డానీపై కేసు నమోదు చేశారు. 2022లో ఖతర్‌లో జరిగిన ఫిఫి వరల్డ్ కప్ ఆడిన బ్రెజిల్ జట్టులో డానీ సభ్యుడు. క్వార్టర్ ఫైనల్లో కామెరూన్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. బ్రెజిల్ తరఫున వరల్డ్ కప్‌లో ఆడిన పెద్ద వయస్కుడిగా డానీ గుర్తింపు సాధించాడు.




## ధమాకాతో మళ్లీ నిలదొక్కుకున్న రవితేజ



మాస్ మహారాజాగా పేరు తెచ్చుకున్న హీరో రవితేజ ధమాకా సినిమా ద్వారా మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ సినిమా ద్వారానే ఆయన మళ్లీ ఫామ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే అంతకు ముందు నటించిన క్రాక్ ఖిలాడీ రామారావు అన్ డ్యూటీలు డిజాస్టర్లుగా నిలిచాయి. కానీ అతి తక్కువ సమయంలోనే వరుస విజయాలతో దూసుకెళ్తూ.. తన జోరు చూపించాడు. ధమాకా సినిమా దాదాపు 80 కోట్ల పైనే గ్రాస్ కలెక్షన్లు రాబట్టినట్లు తెలుస్తోంది. తేదాది హిట్టుగా నిలిచిన ధమాకా సినిమాతో ఇయర్ ఎండ్ చేయగా.. ఈ ఇయర్ ను వాల్తేరు వీరయ్యతో స్టార్ట్ చేశాడు. అయితే ధమాకా సినిమాకు సరైన రివ్యూలు రాకపోయినప్పటికీ.. బాక్సాఫీసు వద్ద మాత్రం భారీగానే కలెక్షన్లను వసూలు చేసింది. క్రిస్మస్ సమయంలో వచ్చి అందరినీ బాగానే ఆకట్టుకుంది. అయితే నూతన సంవత్సరం ప్రారంభంలోనే వాల్తేరు వీరయ్యతో రవితేజ మళ్లీ హిట్టు కొట్టాడు. సంక్రాంతికి విడుదల అయిన ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది. వాల్తేరు వీరయ్యలో చిరంజీవి హీరోగా నటించగా.. రవితేజ ప్రముఖ పాత్రలో కనిపించి మంచి మార్కులు కొట్టేశాడు. అయితే కేవలం 20 రోజుల వ్యవధిలోనే రెండు సినిమాలు విడుదల అవడం ఈ రెండు చిత్రాలు బాక్సాఫీసు వద్ద విజయం సాధించడంతో .. 20 రోజుల్లోనే రవితేజ ఫేట్ మారిపోయిందని ఆయన అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పండగ సమయంలో వచ్చిన ధమాకా వాల్తేరు వీరయ్య సినిమాలు.. రవితేజ కు భారీ ప్రయోజనాలనే చేకూర్చాయి. అయితే తర్వాత రాబోతున్న రవితేజ చిత్రం రావణాసుర ఏ రేంజ్ లో ఆకట్టుకోనుందో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే. యూనిక్ థ్రిల్లర్ జోనర్ లో రావణాసుర సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తున్నారు. రావణాసుర మూవీలో అనూ ఎమ్మాన్యుయేల్ పూజితా పొన్నాడ దక్షా నగార్కర్ ఫరియా అబ్దుల్లా(జాతిరత్నాలు - చిట్టి) మేఘా ఆకాశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఆస్కార్ నామినేషన్ల కోసం పోటీ

## 301 సినిమాలు జాబితాలో ఉన్నట్లు వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రముఖులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక ఆస్కార్ పురస్కారాలకు సమయం ఆసన్నం అయ్యింది. ఆస్కార్ కోసం జనవరి 11 నుండి 17 వరకు ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ లో 80 దేశాలకు సంబంధించిన అకాడమీ సభ్యులు పాల్గొన్నారు. 5 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో ఎప్పుడు నమోదు కానన్ని ఓట్లు ఈసారి నమోదు అయినట్లుగా అకడమీ అధికారికంగా ప్రకటించింది. ఇంత భారీ ఎత్తున ఓటింగ్ జరిగిన నేపథ్యంలో ఫలితాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరు కూడా ఆసక్తిగా ఎదురు చూసేలా చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు. ఆస్కార్ అవార్డుల నామినేషన్స్ ప్రకటన కోసం ఇండియా గతంలో ఎప్పుడు లేనంత ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాటు మరి కొన్ని సినిమాలు కూడా ఓపెన్ కేటగిరీలో నామినేషన్స్ కోసం పోటీ పడుతున్నాయి. అందులో ఆర్ఆర్ఆర్ సినిమాలోని పలు విభాగాలు నామినేషన్స్ ను సొంతం చేసుకుంటాయని అంతా నమ్మకంతో ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పదుల కొద్ది భాషల సినిమాలు ఈసారి ఆస్కార్ బరిలో పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. మొత్తంగా 301 సినిమాలు పురస్కారం నామినేషన్స్ ను దక్కించుకునేందుకు పోటీ పడుతున్నాయి. అందులో ఎన్ని సినిమాలు నామినేషన్స్ ను దక్కించుకుంటాయి అనేది చూడాలి. ఆస్కార్ అవార్డుల యొక్క నామినేషన్స్ ను ఈనెల 24న ప్రకటిస్తారు. ఆ నామినేషన్స్ ను దక్కించుకోవడం కూడా చాలా గొప్ప విషయం అన్నట్లుగా అంతా భావిస్తారు. ఆస్కార్ నామినేషన్స్ ను సొంతం చేసుకున్న సినిమాలకు మార్చి 12వ తారీకున అవార్డులను ప్రధానం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకలో మన ఆర్ఆర్ఆర్ పేరు వినిపించేనా అనేది జనవరి 24వ తారీకున క్లారిటీ రాబోతుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in